GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 315 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 23.05.2025 | పేజీలు : 3

## సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

### -ఏడుగురు కేంద్ర మంత్రులతో భేటీ



**టిమీడియా, మే 22, అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు రెండ్రోజుల పర్యటన కోసం అమరావతి నుంచి దిల్లీకి బయలుదేరి వెళ్లారు. శుక్రవారం (23వ తేదీన) ఏడుగురు కేంద్ర మంత్రులతో సీఎం భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులు, కేంద్ర పథకాలపై మంత్రులతో చర్చించి సహకారం కోరనున్నారు. అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, ప్రహ్లాద్ జోషి, అశ్వినీ వైష్ణవ్, సిఆర్ పాటిల్, జితేంద్ర సింగ్‌లతో ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. డిఫెన్స్ పరిశ్రమలు, స్పేస్ మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు, ఎలక్ట్రానిక్ తయారీ పరిశ్రమలు, పోలవరం బనకచర్లకు కేంద్ర సాయం, ప్రతి ఇంటికీ తాగునీరు, రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు, తదితర అంశాలపై సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో ప్రధానంగా చర్చించనున్నారు.సీఎం దిల్లీ పర్యటన షెడ్యూల్ ఉదయం 10గంటలకు పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం భేటి కానున్నారు. ఉదయం 11 గంటలకు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో, మధ్యాహ్నం ఒంటిగంటకు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌తో సమావేశంలోపాల్గొంటారు.సాయంత్రం 3గంటలకు ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎంతో భేటీ కానున్నారు. సాయంత్రం 4 గంటలకు కేంద్ర హోంమంత్రి అధ్యక్షతన కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై సమీక్షకు హాజరుకానున్నారు. రాత్రి 9గంటలకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌ను కలవనున్నారు. 24న భారత్ మండపంలో జరిగే నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశానికి సీఎం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ హాజరుకానున్నారు.

### ఉగ్రవాదంపై పోరుకు భారత్‌కు

# రెండు దేశాల మద్దతు

## యూఏఈ, జపాన్‌లో అఖిలపక్ష బృందాల పర్యటన





**టిమీడియా, మే 22, ఢిల్లీ బ్యూరో :** పాకిస్థాన్ ప్రాయోజిక తీవ్రవాదం, ఆపరేషన్ సిందూర్ గురించి యూఏఈ, జపాన్‌కు పార్లమెంటు సభ్యులతో కూడిన ప్రతినిధి బృందాలు వివరించాయి. ఈ క్రమంలో ఉగ్రవాదానికి వ్యతికిరేకంగా భారత్‌కు ఇరుదేశాలు మద్దతు తెలిపాయి. జేడీయూకు చెందిన ఎంపీ సంజయ్ ఝా నేతృత్వంలోని అఖిలపక్ష దౌత్య ప్రతినిధి బృందం జపాన్‌లో, శివసేన పార్లమెంట్ సభ్యుడు శ్రీకాంత్ శిందే నేతృత్వంలోని మరో బృందం యూఏఈలో పర్యటించింది. ఈ క్రమంలో పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదంపై భారత్ జరుపుతున్న పోరు గురించి వారు యూఏఈ, జపాన్‌కు వివరించారు.

**భారత్‌కు జపాన్ మద్దతు**

భారత్ నుంచి జపాన్ వెళ్లిన సంజయ్ ఝా నేతృత్వంలోని అఖిలపక్ష దౌత్య ప్రతినిధి బృందం ఆ దేశ విదేశాంగ మంత్రి తకేషి ఇవాయాను కలిసింది. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంపై భారత్ కు ఉన్న దృఢమైన నిబద్ధతను ఆయనకు వివరించింది. ఈ క్రమంలో ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి జపాన్ మద్దతు పలికింది. ఉగ్రవాద చర్యలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలని కోరింది.మేం ఉగ్రవాదంపై భారతదేశ వైఖరిని జపాన్ విదేశాంగ మంత్రికి బలంగా తెలియజేశాం. ఆయన దాన్ని అభినందించారు. ఉగ్రవాదంపై చర్యలు తీసుకోవాలని కోరారు. టెర్రరిజంపై భారత్ వైఖరిని సమర్థించారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని అన్నారు. పహల్గాం దాడి గురించి ఆయన తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. దాడులకు పాల్పడినవారికి శిక్షించాలని కోరారు. పాక్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడాన్ని వ్యతిరేకిస్తూ భారత్ తో ప్రపంచ దేశాలు ఉండాలి. ఆపరేషన్ సిందూర్ గురించి వివరించడానికి జపాన్ వచ్చాం" అని సంజయ్ ఝా తెలిపారు.

**టెర్రరిజం స్పాన్సర్ పాకిస్థాన్**

పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేసే దేశమని సంజయ్ ఝా విమర్శించారు. టెర్రరిజాన్ని ప్రోత్సహించడమే కాకుండా వారికి నిధులు కూడా సమకూరుస్తోందని ఆరోపించారు. ఇది అందరికీ తెలిసిన విషయమేనన్నారు. పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత ఉగ్రవాద స్పాన్సర్లను సమూలంగా తుడిచిపెట్టడమే భారత్ వైఖరిని అని స్పష్టం చేశారు. మరోవైపు, భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ టోక్యోలో ఆ దేశ ఫారెన్ సెక్రటరీ తకేహిరోతో సమావేశమయ్యారు. ఉగ్రవాదం అరికట్టంపై చర్యల గురించి వారిద్దరూ చర్చించుకున్నారు.

**యూఏఈలో శ్రీకాంత్ బృందం పర్యటన**

మరోవైపు, శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే నేతృత్వంలోని మరో అఖిలపక్ష దౌత్య బృందం యూఏఈలో పర్యటించింది. అబుదాబిలో యూఏఈ మంత్రి షేక్ నహాయన్ మబారక్ అల్ నహ్యాన్ ను కలిసింది. పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదంపై తాము జరుపుతున్న పోరు, ఆపరేషన్ సిందూర్ గురించి ఆయనకు వివరించింది. ఈ క్రమంలో ఉగ్రవాదంపై పోరుకు భారత్?కు యూఏఈ మద్దతు పలికింది.

**ఉగ్రవాదంలో పాక్ పురోగతి : శ్రీకాంత్ శిందే**

యూఏఈ, పశ్చిమ ఆఫ్రికాకు వెళ్లే బృందానికి నాయకత్వం వహించడం తన అదృష్టమని శ్రీకాంద్ శిందే వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ ఉగ్రవాదానికి మద్దతు, నిధులు అందించడం సహా పలు విషయాల గురించి ప్రపంచానికి తెలియజేయడం చాలా ముఖ్యమని అభిప్రాయపడ్డారు. భారత్, పాక్ ఒకేసారి స్వాతంత్ర్యం పొందాయని, ఇండియా ఆర్థికంగా అభివృద్ధి చెందితే, పాక్ మాత్రం ఉగ్రవాదంలో పురోగతి సాధించిందని ఎద్దేవా చేశారు.అబుదాబిలోని జాతీయ మీడియా కార్యాలయం డైరెక్టర్ జనరల్ జమాల్ మొహమ్మద్ ఒబైద్ అల్ కాబికి పాకిస్థాన్ ఉగ్రవాద కార్యకలాపాలకు భారత్ ఎలా బాధితురాలిగా ఉందో తెలియజేశామని శ్రీకాంత్ శిందే చెప్పారు. యూఈఏ ఉగ్రవాదానికి ఏ విధంగా కూడా మద్దతు ఇవ్వదని కాబీ ధ్రువీకరించారని అన్నారు. "పహల్గాంలో ఉగ్రదాడిలో అమాయక ప్రజలు చనిపోయారని కాబీ చెప్పారు. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చే దేశానికి మద్దతు తెలపమని ప్రత్యక్ష సందేశం ఇచ్చారు. ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ప్రపంచ దేశాలు ఉగ్రవాదంపై పోరాడటం ముఖ్యమని అభిప్రాయపడ్డారు" అని శ్రీకాంత్ శిందే పేర్కొన్నారు.

**33దేశాల్లో పర్యటించనున్న ఏడు బృందాలు**

పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదంపై తాము జరుపుతున్న పోరు గురించి ప్రపంచ దేశాలకు వివరించేందుకు భారత్ మొత్తం ఏడు అఖిలపక్ష దౌత్య బృందాలను ఏర్పాటు చేసింది. ఈ బృందాలు 33 దేశాల్లో పర్యటిస్తున్నాయి. తాజాగా రెండు అఖిలపక్ష దౌత్య బృందాలు యూఏఈ, జపాన్?లో పర్యటించాయి.

## మై డియర్ డాడీ..

### కేసీఆర్‌ను ప్రశ్నిస్తూ కవిత సంచలన లేఖ..



**టిమీడియా, మే 22, హైదరాబాద్ బ్యూరో:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ప్రశ్నిస్తూ ఆమె కూతురు, ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ చర్చనీయాంశంగా మారింది. కొన్ని పాజిటివ్ విషయాలు చెబుతూనే పలు నెగిటివ్ అంశాలను కేసీఆర్ దృష్టికి తీసుకొచ్చారు కవిత. పార్టీ లీడర్స్‌కి యాక్సెస్ ఇవ్వడం లేదని పేర్కొన్న కవిత.. వరంగల్ సభ స్పీచ్‌లో మరింత పంచ్ ఉండాల్సిందని లేఖలో ప్రస్తావించారు. తెలంగాణ తల్లి విగ్రహం, గీతం గురించి మాట్లాడతారని అంతా అనుకున్నారని.. కానీ అలా జరగలేదన్నారు. ఉర్దూలో ఎందుకు మాట్లాడలేదని.. వక్ఫ్ బిల్లు మీద కేసీఆర్ మాట్లాడతారని జనం భావించారని లేఖలో పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని విస్మరించారని.. ఎస్సీ వర్గీకరణ అంశాన్ని సభలో ప్రస్తావించలేదని కవిత వివరించారు. వరంగల్ సభ ఏర్పాట్ల బాధ్యతలను పాత ఇన్‌ఛార్జ్‌లకే అప్పగించారని.. స్థానిక సంస్థల బీ ఫామ్‌లు మళ్లీ మా దగ్గరకే వస్తాయని పాత ఇన్‌ఛార్జ్‌లు చెప్పుకుంటున్నారని కవిత లేఖలో ప్రస్తావించారు. ధూమ్ ధాం కళాకారులు కార్యకర్తలను ఆకట్టుకోలేకపోయారని తెలిపారు.ఇక వరంగల్ సభలో 2001 నుంచి పార్టీలో ఉన్న వారికి మాట్లాడే అవకాశం ఇస్తే బాగుండేదని కవిత అభిప్రాయపడ్డారు. ఇక సభలో ఏర్పాటు చేసిన ధూమ్ ధామ్ కార్యక్రమం కార్యకర్తలను ఆకట్టుకోలేకపోయిందని అభిప్రాయడ్డారు.ఇక బీజేపీ మీద కేసీఆర్ కేవలం రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడటాన్ని కూడా కవిత కీలకంగా ప్రస్తావించారు. వారిని తక్కువగా టార్గెట్ చేయడం వల్ల భవిష్యత్తుల్లో ఆ పార్టీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటుందేమో అనే ఊహాగానాలు మొదలయ్యాయని అభిప్రాయపడ్డారు. బీజేపీ పెట్టిన కేసులు కారణంగా తాను కూడా బాగా ఇబ్బందిపడ్డానని చెప్పారు.

**పాజిటివ్ అంశాలు ఇవే..**

సభతో క్యాడర్ నైతికంగా బలపడిందని.. ఆపరేషన్ కగార్ మీద మాట్లాడడం చాలా నచ్చిందని కవిత పేర్కొన్నారు. కాంగ్రెస్ ఫెయిల్ అని చెప్పిన తీరు సూపర్ .. పహెల్గం అమరలకు నివాళి -మౌనం బాగుందని వివరించారు. రేవంత్ రెడ్డి పేరు తీసి తిట్టక పోవడం చాలా మందికి నచ్చిన అంశంగా మారిందన్నారు. సీఎం తిడుతున్నా మీరు హుందాగా ఉన్నారని.. పోలీసులకు ఇచ్చిన వార్నింగ్ కూడా బాగుందని వివరించారు.

**టిమీడియా, మే 22, హైదరాబాద్ బ్యూరో:** రాష్ట్రంలో మద్యం రాబడులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే ధరల నిర్ణయ కమిటీ సిఫారసుల మేరకు బీరు, లిక్కర్ ధరలను పెంచిన అబ్కారీ శాఖ, ఏడాదికి మూడున్నర వేల కోట్ల రూపాయలు అదనంగా ఆదాయం వస్తుందని అంచనా వేస్తోంది. మద్యం విక్రయాలు మరింత పెరగాలంటే క్షేత్రస్థాయిలో కసరత్తు చేయాల్సి ఉందని ప్రభుత్వం భావిస్తోంది. చాలా జిల్లాల్లో ఇప్పటికే నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌తో పాటు, గుడుంబా తయారీ, సరఫరా, విక్రయాలు జోరుగా సాగుతున్నాయన్న భావన అధికారుల్లో వ్యక్తమవుతోంది.ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బాగా పని చేశారంటూ అబ్కారీ శాఖ డైరెక్టర్ షానావాజ్ ఖాసీం 30 మంది అధికారులకు నగదు పురస్కారాలు ఇవ్వగా, ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ మాత్రం మద్యం విక్రయాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల పనితీరును బేరీజు వేసి సమీక్ష నిర్వహించారు. ఇందులో జిల్లాల వారీగా అక్రమ కార్యకలాపాల కట్టడికి ఎన్‌ఫోర్స్‌మెంట్ తీసుకున్న చర్యలు, అక్కడ జరిగిన మద్యం విక్రయాలను బేరీజు వేసినట్లు తెలిపారు. ప్రధానంగా ఖమ్మం, వరంగల్, మహబూబ్ నగర్, మెదక్, నల్గొండ ఉమ్మడి జిల్లాల్లో గుడుంబా తయారీ జోరుగా సాగుతున్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది.

**గుడుంబా కట్టడి ఎలా**

వాస్తవానికి క్షేత్రస్థాయి నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికార యంత్రాంగానికి అందే పక్కా సమాచారంతో, అక్రమ మద్యం, గుడుంబా తయారీ కేంద్రాల కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. కానీ ఆలాంటి పరిస్థితి దాదాపు రాష్ట్రంలో ఎక్కడా కనిపించడంలేదని కమిషనర్ హరికిరణ్ ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. మద్యం రాబడి పెరగడం లేదంటే, అక్రమ కార్యకలాపాలు కట్టడి కానట్లుగానే భావించాల్సి వస్తోందని అధికారులను హెచ్చరించినట్లు సమాచారం. ఎన్‌ఫోర్స్‌మెంట్ బాగా పని చేస్తుందని భావిస్తున్న ప్రాంతాల్లో కూడా ఆ ప్రభావం మద్యం అమ్మకాలపై పడడం లేదని, ఇందుకు కారణాలను అన్వేషించాలని కమిషనర్ ఆదేశించినట్లు అబ్కారీ అధికారులు పేర్కొంటున్నారు.

### ఆదాయానికి గండి పడకుండా

# ఏం చేద్దాం?

- ఖమ్మం, వరంగల్ ల్లో గుడుంబాజోరు
- నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, కల్తీ కల్లుకట్టడి



**నిర్లక్ష్యంగా ఉంటే వేటు తప్పదు**

కల్తీ కల్లుకు వాడే మాదకద్రవ్యాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను ఎక్సైజ్ కమిషనర్ ఆదేశించినట్లు తెలుస్తోంది. కల్లు కాంపౌండ్లపై దాడులు చేయడం కాకుండా, కల్తీ కల్లు తయారీకి ఉపయోగించే డైజోఫాం, ఆల్ఫాజోలం, క్లోరోహైడ్రేట్‌ల సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించి కట్టడి చేయాలని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ఎవరి స్థాయిలో వారు పని చేయాల్సిందేనని కమిషనర్ స్పష్టం చేశారు. కింది స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలంటే, పై అధికారుల పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని కమిషనర్ అభిప్రాయపడ్డారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే దానిని తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. తక్షణమే వారిని ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నుంచి తొలగించేందుకు కూడా వెనుకాడబోనని కమిషనర్ హెచ్చరించారు.

## బేతాల కథలతో అరెస్టులు..

### -మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి



**టిమీడియా, మే 22,తాడేపల్లి:**

ఏపీ సీఎం చంద్రబాబుపై మరోసారి భగ్గుమన్నారు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి. వ్యక్తులను మేనేజ్ చేస్తూ.. తనపై తిప్పుకుంటున్నారన్నారు. ఈ క్రమంలోనే మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి.. చంద్రబాబుకు లొంగిపోయారన్నారు. కూటమికి మేలు చేసేందుకే విజయసాయి రెడ్డి ఎంపీ పదవికి రాజీనామా చేశారని జగన్ గుర్తు చేశారు. ప్రలోభాలకు లోనై విజయసాయి పదవిని అమ్ముకున్నారని సంచలన ఆరోపణలు చేశారు. అలాగే లిక్కర్ స్కామ్ పేరుతో వైసీపీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అక్రమ అరెస్టులతో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దిగారని జగన్ మండిపడ్డారు.గురువారం(మే 22) తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడిన వైఎస్ జగన్.. మద్యం షాపులను ప్రభుత్వం నిర్వహిస్తే లంచాలు ఎవరు ఇస్తారని ప్రశ్నించారు. ఏపీలో రకరకాల బ్రాండ్‌ల మద్యం అమ్ముతున్నారని, ఆ పేర్లు గతంలో ఎప్పుడూ వినలేదంటూ కొన్ని పేపర్లు చూపించారని జగన్ విమర్శించారు. బేతాళ కథలతో లిక్కర్ కేసులో అరెస్టులు చేస్తున్నారని ఆరోపించిన జగన్, అరెస్టైన నిందితులు, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి లిక్కర్ కేసుతో ఏం సంబంధం ఉందని ప్రశ్నించారు. మిథున్‌రెడ్డి, రాజ్ కేసిరెడ్డి, ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, వాసుదేవరెడ్డికి లిక్కర్ పాలసీకి సంబంధం ఏంటని జగన్ నిలదీశారు. రాజ్ కేసిరెడ్డికి కేశినేని చిన్నితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, లిక్కర్ ఫైల్ ఒక్కటైనా సీఎంవోకు వచ్చినట్టు చంద్రబాబు నిరూపించగలరా? అని వైఎస్ జగన్ నిలదీశారు.2014 నుంచి 2019 మధ్య భారీగా మద్యం కుంభకోణం జరిగిందని జగన్ ఆరోపించారు. 2014 నుంచి 19 మధ్య జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో చంద్రబాబు బెయిల్ మీద ఉన్నది నిజం కాదా? అని జగన్ అన్నారు. 2019-2024 మధ్య లిక్కర్ సేల్ తగ్గిందన్న జగన్.. ఒక్క కంపెనీకి లైసెన్స్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. లాభాపేక్ష లేకుండా వైసీపీ సర్కార్ అమ్మకాలు జరిపిందని జగన్ గుర్తు చేశారు. స్కామ్ జరగకపోయినా.. జరిగినట్టు చూపించే ప్రయత్నం చేస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. లిక్కర్ కేసులంటూ తప్పుడు ఆరోపణలతో.. వైసీపీ నేతలతో పాటు అధికారులను వేధిస్తున్నారు అని వైఎస్ జగన్ అన్నారు.

### అందుబాటులోకి


## 3 అమృత్ భారత్ స్టేషన్లు

3లో..

## వక్ఫ్ కేసులో వాదనలు పూర్తి

- ఉత్తర్వులు ఇవ్వడంపై సుప్రీం తీర్పు రిజర్వ్

3లో..



# జ్యోతి మల్హోత్రా రిమాండ్ పొడగింపు






- పాక్‌కు బ్లాకౌట్ సమాచారం
- వెలుగులోకి సంచలన విషయాలుయాలు

**టిమీడియా, మే 22, ఢిల్లీ బ్యూరో :** పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులతో సంబంధాలున్నట్లు ఎన్ఐఏ విచారణలో ఒప్పుకున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు హిసార్ జిల్లా కోర్టు మరో నాలుగు రోజుల రిమాండ్ విధించింది. ఐదు రోజులపాటు జ్యోతిని విచారించిన అధికారులు ఆమెను నుంచి కీలక విషయాలు రాబట్టారు. బుధవారం నాటికి ఆమె పోలీసు కస్టడి ముగియగా జ్యోతిని హిసార్ కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. ఆమె నుంచి మరింతా సమాచారం తెలియాల్సి ఉన్నందున, జ్యోతిని మరికొన్నిరోజులు పోలీస్ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు న్యాయస్థానాన్ని కోరారు. పోలీసుల వాదనలను పరిగణనలోకి తీసుకున్న హిస్సార్ జిల్లా కోర్టు మరో 4 రోజులపాటు ఆమెకు పోలీస్ రిమాండ్ విధించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులతో టచ్‌లో ఉన్న జ్యోతి భారత్‌లో బ్లాకౌట్ సమాచారాన్ని సైతం పాక్‌కు చేరవేసింది. అంతేకాకుండా భారత్?-పాక్? మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నాలుగు రోజుల పాటు ఢిల్లీలోని పాక్ హైకమిషన్ సిబ్బంది ఎషాన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్?తో టచ్?లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పాకిస్థాన్? ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్? మల్హోత్రాను ఒక మంచి అసెట్?గా తీర్చిదిద్దాలని చూస్తున్నట్లు వెల్లడించారు.

### ఒడిశాలో జ్యోతితో యూట్యూబర్ ప్రియాంక

మరోవైపు, జ్యోతి మల్హోత్రా కేసులో లాగినకొద్దీ డొంక కదులుతోంది. జ్యోతి ఒడిశాలోని పూరి ఆలయంతో పాటు ప్రపంచ ప్రఖ్యాత కోణార్క్ ఆలయాన్ని కూడా సందర్శించినట్లు పూరి క్రైమ్ బ్రాంచ్ ఐజీ సార్థక్ సడంగీ తెలిపారు. ఈ మేరకు ఒడిశాకు చెందిన యూట్యూబర్ ప్రియాంక సహబి విచారించగా ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. ప్రియాంక- జ్యోతిని పూరి, చిలికా, కోణార్క్‌కు తీసుకెళ్లానని ఒప్పుకుందని ఐజీ వెల్లడించారు. కాగా, వారి ఇద్దరు తీసిన వీడియో ఫుటేజీపై దర్యాప్తు కొనసాగుతోంది. అంతేకాకుండా వీరిద్దరూ జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం, కేరళలో కూడా తిరిగినట్లు తెలుస్తోంది. దీంతో జ్యోతి-ప్రియాంక మధ్య ఉన్న సంబంధం ఏంటీ జ్యోతి నుంచి ప్రియాంకకు ఏమైనా ఆర్థిక ప్రయోజనాలు లభించాయా వారు ట్రావెల్ టికెట్లు ఎలా కొనుగోలు చేశారు వారికి మరెవరితోనైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రియాంక బ్యాంకు ఖాతాల లావాదేవీలను కూడా పరిశీలిస్తున్నారు.

### పోలీసుల రాడార్‌లో ప్రియాంక

పోలీసుల రాడార్?లో ఉన్న ప్రయాంకను పూరి నగరం విడిచి బయటకు వెళ్లొద్దని చెప్పారు. ఒకవేళ పోవాలనుకుంటే పోలీసులతో టచ్?లో ఉండాలని ఆదేశించారు. ప్రియాంకను విచారిస్తూనే వీరిద్దరూ తిరిగిన ప్రదేశాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. వారేమైనా సున్నితమైన ప్రదేశాలను సందర్శించారా, ఏదైనా సమాచారం సేకరించారా, పర్మిషన్ లేకుండా ఏదైనా వీడియో చిత్రీకరించారా అని కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రియాంక చుట్టు బిగుస్తున్న ఉచ్చు!

ఈ కేసులో పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. జ్యోతి- ప్రియాంక ఎక్కడెక్కడికి వెళ్లారు, ఏ వాహనంలో వెళ్లారు, ఏ రెస్టారెంట్?లో తిన్నారు అనే వివరాలపై ఆరా తీస్తున్నారు. ఆ రెస్టారెంట్?కు కూడా వెళ్లి సమాచారం సేకరించనున్నారు పోలీసులు. ఇదిలా ఉండగా, ప్రియాంక కుటుంబ సభ్యులతో పాటు మరికొందరి బ్యాంకు ఖాతాలు కూడా పోలీసుల రాడార్‌లో ఉన్నాయి.

ఇదిలా ఉండగా, మీరిద్దరు ఎక్కడెక్కడికి వెళ్లారు అని కూడా ప్రియాంకను పోలీసులు విచారించారు. ఎప్పుడు ఎక్కడికి వెళ్లారు ప్రియాంక జ్యోతిని ఎక్కడికి తీసుకెళ్లింది అనే వివరాలను అడిగారు. వాటిని నిర్ధరించుకోవడానికి ఆమె చెప్పిన ప్రదేశాలకు ఒక టీమ్‌ను పంపించి త్వరలో స్పాట్ వెరిఫికేషన్ చేయనున్నామని ఓ పోలీసు సీనియర్ అధికారి చెప్పారు. అంతేకాకుండా, వారితో ఏ వస్తువులు తీసుకెళ్లారు శ్రీమందిర్‌కు సంబంధిన ఫొటోలు జ్యోతి వద్దనే ఉన్నాయా ఏ పొజిషన్లలో వీడియోలు, ఫొటోలు తీశారు ఇద్దరూ దేవాలయం లోపలికి వెళ్లారా లేదా ఒకవేళ లోపలికి వెళ్లకపోతే బయట ఏ ప్రదేశాలను సందర్శించారు అనే కోణాల్లో పూరి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భారీ నష్టాలతో ముగిసిన సూచీలు

**టీ మీడియా, మే 22,ముంబై:** అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వెలువడిన బలహీన సంకేతాలు, ముఖ్యంగా ఆసియా మార్కెట్లలో నెలకొన్న ప్రతికూల పరిస్థితులు భారతీయ ఈక్విటీ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. గురువారం నాటి ట్రేడింగ్‌లో సూచీలు భారీ నష్టాలను చవిచూశాయి. మదుపరుల సెంటిమెంట్ దెబ్బతినడంతో అమ్మకాల ఒత్తిడి వెల్లువెత్తింది. మార్కెట్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 644.64 పాయింట్లు (0.79 శాతం) క్షీణించి 80,951.99 వద్ద స్థిరపడింది. ఇవాళ్టి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 80,489.92 కనిష్ఠ స్థాయిని తాకి, 81,323.24 గరిష్ఠ స్థాయి మధ్య కదలాడింది. ఇదే బాటలో, ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 203.75 పాయింట్లు (0.82 శాతం) నష్టపోయి 24,609.70 వద్ద ముగిసింది.




## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**టీ మీడియా, మే 22,హైదరాబాద్:** హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి. ప్రభాకర్‌రావుకు నాంపల్లిలోని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. జూన్ 20వ తేదీలోగా కోర్టు ముందు హాజరుకావాలని స్పష్టం చేసింది. గడువులోగా ప్రభాకర్ రావు కోర్టు ముందు హాజరుకాని పక్షంలో ఆయనను 'ప్రొక్లెయిమ్డ్ అఫెండర్' (ప్రకటిత నేరస్థుడు)గా పరిగణిస్తామని కోర్టు హెచ్చరించింది. ఈ ఏడాది జనవరిలోనే ప్రభాకర్‌రావుతో పాటు మరో నిందితుడు ఎ. శ్రవణ్ కుమార్‌రావును ప్రొక్లెయిమ్డ్ అఫెండర్లుగా ప్రకటించే ప్రక్రియను ప్రారంభించేందుకు అనుమతించాలని కోరుతూ హైదరాబాద్ పోలీసులు నాంపల్లి కోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేశారు. వీరిద్దరూ విదేశాలకు పారిపోయారని, అధికారిక నోటీసులను పట్టించుకోకుండా అరెస్టు నుంచి తప్పించుకు తిరుగుతున్నారని పోలీసులు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శ్రవణ్ కుమార్‌రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.



## ఆటో, కారు ఢీకొని ఇద్దరు మృతి

**టీ మీడియా, మే 22, మల్హర్ రావు(కాటారం):** సరస్వతి పుష్కరాలకు వెళ్లి వస్తున్న కారు, పుష్కరాలు వెళ్తున్న ఆటో గురువారం భూపాలపల్లి-కాటారం జాతీయ రహదారిపై భూపాలపల్లి మండలం కమలాపూర్ క్రాస్ కు రెండు కిలోమీటర్ల సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాల య్యాయి. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. వివరాలలోకి వెళితే హైదరాబాద్ చెందిన ఓకుటుంబం పుష్కర స్నానం ముగించుకొని కాళేశ్వరం నుండి వాగనార్ కారులో భూపాలపల్లి వైపు వస్తున్న క్రమంలో జయశంకర్ జిల్లా చిట్యాల మండలం నైన్ పాక శివారు కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన మరో కుటుంబం 8 మంది ఆటోలో పుష్కర స్నానానికి కాళేశ్వరానికి వైపు వెల్తుండగా కారు-ఆటో ఎదురెదురుగా ఢీ కొన్నాయి. కాగా ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తుల కాళ్ళకు, చేతులకు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే కారులో ప్రయానిస్తున్న మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్సు లో భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రి కి తరలించగా కుమ్మరపల్లికి చెందిన విష్ణు, రజిత మార్గమధ్యలోనే మృతి చెందాగా మరో ఇద్దరు నరసింహ, ఫిర్షఉత్ ల పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎంకు తరలించారు. మిగతా క్షతగాత్రులకు భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లోనే చికిత్స అందిస్తున్నారు.



## డ్యామిట్ కథ అడ్డం తిరిగింది..

**-మాజీ క్రికెటర్ అరెస్ట్..**

**టిమీడియా, మే 22, హైదరాబాద్ బ్యూరో:** అతనో మాజీ క్రికెటర్.. రంజీల్లో ఆడాడు.. ఇంతలో దుర్బుద్ధి పుట్టింది.. అడ్డగోలుగా సంపాదించాలని ఫిక్స్ అయ్యాడు.. ఇంకేముంది.. వాట్సప్‌కి సీఎంల డీపీలు పెట్టాడు.. సీఎం పీఏని అంటూ ఒకచోట.. సీఎం ఓఎస్డీ అంటూ మరోచోట.. ఇలా హై ప్రొఫైల్ వ్యక్తులకు ఫోన్ చేయడం.. డబ్బులు డిమాండ్ చేయడం.. మొదలుపెట్టాడు.. ఇంతలోనే కథ అడ్డం తిరిగింది.. కట్ చేస్తే.. ఎంట్రీ ఇచ్చిన హైదరాబాద్ పోలీసులు మాజీ రంజీ క్రికెటర్ ను ఊచల వెనక్కి నెట్టారు.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఓఎస్డీ పేరుతో చెలామణి అవుతున్న మాజీ రంజీ క్రికెటర్ ను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఓఎస్డీ గా చెప్పుకుంటూ డబ్బులు డిమాండ్ చేస్తున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన మాజీ రంజీ క్రికెటర్ బుడుమూరి నాగరాజు అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లుహైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు వెల్లడించారు. నాగరాజు ర్యాపిడో, కంట్రీ డిలైట్ ఎండీలకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేశాడు.. అంతేకాకుండా తాను సీఎం ఓఎస్డీ అని చెప్పుకుంటూ పలు రియల్ ఎస్టేట్ కంపెనీ చైర్మెన్ లకు సైతం వాట్సాప్ మెసేజ్‌లు చేశాడు.. ఓఎస్డీ పేరుతో ఫేక్ ఈ మెయిల్ క్రియేట్ చేసుకున్న నాగరాజు .. పలువురు హై ప్రొఫైల్ వ్యక్తులకు మెస్సేజ్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. కొందరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు నాగరాజును అరెస్టు చేశారు. శ్రీకాకుళంలో నాగరాజును అరెస్ట్ చేసి హైదరాబాద్ కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. గతంలో కూడా నాగరాజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యక్తిగత సహాయకుడు పెండ్యాల శ్రీనివాస్ పేరుతో మోసాలకు పాల్పడి అరెస్టయ్యాడు.. అంతకుముందు జగన్ మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న కాలంలో కూడా ఆయన ఫొటోలను డీపీలుగా పెట్టుకుని మోసాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఇలా మాజీ క్రికెటర్ నాగరాజుపై తెలుగు రాష్ట్రాల్లో 30 కేసులు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. 2014 నుంచి 2016 వరకు శ్రీకాకుళం తరఫున రంజీ మ్యాచ్‌లు ఆడిన బుడుమూరు నాగరాజు, ఆ తర్వాత క్రికెట్ కెరీర్ ముగిసిన తర్వాత మోసాలకు పాల్పడడం ప్రారంభించాడు. గతంలో, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, తెలంగాణ మంత్రి కేటీఆర్ పేర్లు చెప్పి పలు కార్పొరేట్ కంపెనీలను మోసం చేశాడని పోలీసులు తెలిపారు.






## కష్టపడితే లక్ష్యాలను చేరవచ్చు

**న్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక**

**టీ మీడియా, మే 22, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలోని మిత్రుడు నాగరాజు కూతురు ఈ అలేఖ్య కష్టపడి చదివి ఇరిగేషన్ శాఖలో జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ గా ఉద్యోగం తెచ్చుకున్న సందర్భంగా వారి ఇంటికి వెళ్లి ఘనంగా సన్మానించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి లో మంచి మార్కులను సాధించిన విద్యార్థులను, ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్న యువతీ యువకులను అభినందించి మిగతా వారికి స్ఫూర్తి కలిగించడమే మా యొక్క లక్ష్యమని విద్యార్థులు చెడు అలువాట్లకు దూరం చేసుకుని అలేఖ్య లా కష్టపడి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు తెచ్చుకుని వారి వారి తల్లిదండ్రులు కష్టాలను దూరం చేయాలని ఆశిస్తున్నామని అలాగే వనపర్తి జిల్లాకు యువతి,యువకులు మంచి పేరు తీసుకురావాలని పైకి వేదిక ఎప్పుడు కోరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు కుటుంబ సభ్యులు, ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, విజేత రాములు, వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, కురుమూర్తి, యమదుగ్గి, శివకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## భాగ్య రెడ్డి వర్మ ఆశయ సాధన కోసం పాటు పాడాలి

**ఎఆర్డీఓ సుబ్రమణ్యం**

**టీ మీడియా, మే 22, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా మాదారి భాగ్య రెడ్డి వర్మ ఆశయ సాధన కోసం పాటు పడాలని ఆర్డీఓ సుబ్రమణ్యం అన్నారు. భాగ్య రెడ్డి వర్మ 138వ జయంతి ఉత్సవాలను గురువారం ఐ.డి. ఒ.సి. ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం తరఫున అధికారికంగా నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఆర్డీఓ తో పాటు, ఈ .డి ఎస్సీ కార్పొరేష్ మల్లికార్జున్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, సంఘ నాయకులు భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ మాదారి భాగయ్య దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారనీ, విద్య ద్వారానే దళితులు ఆత్మగౌరవం, అభివృద్ధి సాధించగలరనే విశ్వాసంతో హైదారాబాద్ లో దళితుల కొరకు 30 పాఠశాలలు ఏర్పాటు చేశారని చెప్పారు. హిందూ సమాజంలోని అస్పృశ్యత, అంటరానితనం పై అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. సమాజంలో ఉన్న జోగిని, దేవదాసి, వెట్టిచాకిరి వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించి సమాజంలో మార్పు కొరకు కృషి చేశారని తెలిపారు. ఆది ఆంధ్ర సభ నిర్వహించి దళితులను, అణగారిన వర్గాల ప్రజలను చైతన్య పరిచేందుకు కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ.డి ఎస్సీ కార్పొరేష్ మల్లికార్జున్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి యం. డి. అఫ్జల్, సంఘం నాయకులు గంధం నాగరాజు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద యువతి వివాహానికి చేయూత

**- అండగా నిలుస్తున్న వ్యాళ్ళ హరీష్ రెడ్డి**

**టీ మీడియా,మే 22,గోదావరిఖని :** రామగుండం నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకుంటూ, అండగా నేనున్నానని నిలుస్తున్నారు. గురువారం రామగుండం కార్పొరేషన్ ఎనిమిదవ డివిజన్ పరిధిలో తల్లితండ్రులు లేని నిరుపేద యువతి తహేరా వివాహాన్ని నానామ్మ,తాతలు నిర్వహిస్తున్నారని,వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించాలని విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి ఆదేశాలతో బిఆర్ఎస్ నియోజకవర్గ అధికారం ప్రతినిధి ఎండి.జాహిద్ పాష ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ ఎన్.వి రమణారెడ్డి,మాజీ కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను, హాజరై యువతి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గం లోని నిరుపేద కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా నేనున్నానంటూ విహెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అండగా వ్యాళ్ళ హరీష్ రెడ్డి నిలుస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధిపై కూడా ప్రత్యేక దృష్టి సారించి అందరికి అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ వారికి పేద ప్రజల పక్షాన నిలిచేందుకు భగవంతుడు అష్ట ఐశ్వర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా హరీష్ రెడ్డికి యువతి కుటుంబ సభ్యుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సున్నిబరేలివి ఆర్గనైజేషన్ అధ్యక్షులు అఫ్జల్ రజ్వి అడ్వకేట్,షానవాజ్ రజా, వంశీకృష్ణ,రొడ్డ సంపత్, గుండవేని సంతోష్ యాదవ్,సువర్ణ, నాగేశ్వరరావు,రాణి,తదితరులు పాల్గొన్నారు.



## ఆనందం తీరకముందే అంతులేని విషాదం

### ఒకరిని రక్షించబోయి మరొకరు..

**టిమీడియా, మే 22,పాయక రావుపేట :** సరదాగా బీచ్‌లో విహరించేందకు వెళ్లిన ఇద్దరు యువకుల సముద్రం తీరంలో ఏర్పడి కెరటాల్లో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయిన ఘటన అనకాపల్లి జిల్లా పాయకరావుపేట పెంటకోటలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. అనకాపల్లి జిల్లా పాయక రావుపేట ఎస్సీ కాలనీలో కంపల చెల్లారావు కుటుంబం నివాసం ఉంటుంది. ఇటీవల వాళ్ళ ఇంట్లో ఓ శుభకార్యం జరిగింది. ఆ కార్యక్రమంలో పాల్గొనేందుకు అల్లూరి జిల్లా రాజవొమ్మంగికి చెందిన మరో కుటుంబం వచ్చింది. ఆ కుటుంబంలో ఓ యువకుడు హైదరాబాదులో చదువుతున్నాడు. హైదరాబాదు నుంచి అభిలాష్ కూడా ఆ శుభకార్యానికి హాజరయ్యాడు. అందరూ సరదాగా గడిపారు. తర్వాత పెంటకోట బీచ్‌కు వెళ్లారు. ఇక కొంతమంది బీచ్ ఒడ్డున ఉండగా.. మరి కొంతమంది నీటిలో స్నానం చేస్తూ ఉన్నారు. ఇంతలో ఓ భారీ కెరటం.. పిల్లి అభిలాష్‌ను అమాంతంగా లోపలకు లాగేసింది. అది గమనించి కాపాడేందుకు వెళ్లిన గంపల హరీష్ అనే మరో యువకుడు కూడా సముద్రపు కెరటాల్లో కొట్టుకుపోయాడు. అది గమనించిన కటుంబ సభ్యులు కేకలు వేయడంతో.. సమీపంలోని మెరైన్ పోలీసులు, స్థానిక మత్స్యకారులు అక్కడకు చేరుకొని సముద్రంలో గల్లంతయిన వారి కోసం గాలించారు. జాడ కనిపించలేదు. చీకటి పడడంతో గాలింపు చర్యలు ఆపేశారు. ఇంతలో హెూంమంత్రి సొంత నియోజకవర్గంలోనే ఈ ఘటన జరగడంతో ఆమెకు విషయం తెలిసింది. సహాయ కార్యక్రమాలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఇక ఇంతలోనే బీచ్ సమీపంలోని ఉప్పుటేరులో రెండు మృతదేహాలు కొట్టుకొచ్చినట్టు సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి పరిశీలించగా అక్కడ అభిలాష్, హరీష్ మృతదేమాలు కనిపించాయి. ఆ మృతదేహాలను చూసిన కుటుంబసభ్యులులు కన్నీరు మున్నీరుగా విలపించారు. చేతికి అంది వచ్చిన ఇద్దరు యువకులు కెరటాలకు బలవడంతో రెండు కుటుంబాలు తీవ్ర విషాదంలోకి వెళ్లాయి.

### పిల్లలను ప్రయోజకులుగా చేయాలని..

కాగా మృతుల్లో గంపల హరీష్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతుండగా, అల్లూరి జిల్లా రాజవొమ్మంగికి చెందిన పిల్లి అభిలాష్ హైదరాబాద్‌లో డిగ్రీ థర్డ్ ఇయర్ చదువుతున్నాడు. ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తూ ప్రయోజకులను చేయాలనుకున్న తమ ఆశలను సముద్రం అడియాసలు చేసిందంటూ మృతుల తల్లిదండ్రులు తీవ్రంగా రోదిస్తున్నారు. అభిలాష్, హరీష్ మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు పోలీసులు. ఇక ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని స్థానిక సిఐ అప్పన్న తెలిపారు.



## అరేబియా సముద్రంలో అల్పపీడనం

- 27న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం
- తెలంగాణలో భారీ వర్షాలు

**టీ మీడియా, మే 22,హైదరాబాద్:** తూర్పు మధ్య అరేబియా సముద్రం, దక్షిణ కోంకణ్ గోవా తీర ప్రాంత సమీపంలో అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ అల్పపీడనం ఉత్తర దిశగా కదులుతూ, రాగల 36 గంటల్లో మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని వివరించింది. ఈ నెల 27న పశ్చిమ మధ్య సమీప ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో మరో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఇది తదుపరి రెండు రోజుల్లో మరింత బలపడే సూచనలు ఉన్నాయని వాతావరణ కేంద్రం ఓ ప్రకటనలో వివరాలు వెలువరించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో ఇవాళ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఇదే సమయంలో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం, శనివారాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం సంచాలకులు వివరించారు. దీంతో రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**హైదరాబాద్‌లో రాత్రి భారీ వర్షం**

హైదరాబాద్‌లో కురిసిన వర్షానికి నగరం తడిసిముద్దయ్యింది. ప్రధాన రహదారులు, కాలనీల్లోని రోడ్లపైకి నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విధులు ముగించుకొని ఇళ్లకు చేరాల్సిన వారంతా వర్షంలో తడిసి ముద్దయ్యారు. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. సాయంత్రమైనా వర్షం తగ్గకపోవడంతో రోడ్లపై ట్రాఫిక్ స్తంభించి వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా పంజాగుట్ట, జూబ్లీహిల్స్?, గచ్చిబౌలి, మాదాపూర్?, ఉప్పల్?, సికింద్రాబాద్?, ఎల్బీనగర్?, రామంతాపూర్?, దిల్?సుఖ్?నగర్?, హయత్?నగర్?, సంతోష్?నగర్?, ఆర్టీసీ క్రాస్? రోడ్డు, పాతబస్తీ సహా దాదాపు నగరంలోని అన్ని ప్రాంతాల్లో వర్షం ముసిరింది. వర్షం కారణంగా కొన్ని ప్రాంతాల్లో చెట్లు విరగడంతో విద్యుత్? సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అలాగే వాతావరణ కేంద్రం కూడా 2 రోజుల పాటు వర్షాలు ఈ విధంగానే కురుస్తాయని స్పష్టం చేసింది. దీంతో నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# అగ్నిమాపక శాఖకు ఫోన్ చేసి ఉంటే

- వారి జాప్యమే వారి ప్రాణాలు తీసిందా?
- గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదంలో కీలక విషయాలు



**టిమీడియా, మే 22, హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్ పాతబస్తీలోని గుల్జార్‌హౌస్ వద్ద జరిగిన అగ్నిప్రమాదంపై క్రమంగా ఒక స్పష్టత వస్తుంది. అక్కడున్న వారు ప్రమాదాన్ని ముందుగానే గుర్తించినా, సొంతంగా మంటలు ఆర్పేందుకు ప్రయత్నించడం వల్ల నష్ట తీవ్రత, ప్రాణనష్టం ఎక్కువగా ఉందని అగ్నిమాపక శాఖ నిర్ధారణకు వస్తోంది. ఇలా గంట పాటు జరిగిన జాప్యమే 17 మంది మరణానికి కారణమైందని నిర్ధారణకు వచ్చారు.అగ్ని ప్రమాదాలపై దర్యాప్తు జరపడంలో నైపుణ్యం ఉన్న నాగ్‌పుర్‌కు చెందిన ఫైర్ ఫోరెన్సిక్ నిపుణుడు నీలేశ్, ఫైర్ ఇంజినీర్ మహిపాల్‌రెడ్డిని ప్రత్యేకంగా పిలిపించి ఆ శాఖ అధికారులు దర్యాప్తు చేయించిన విషయం తెలిసిందే. ఇప్పుడు వారిచ్చిన ప్రాథమిక నివేదిక ఆధారంగా ఈ ఘటనపై ఓ నిర్ణయానికి వస్తున్నారు. ఇందులో ప్రధానంగా కింది అంతస్తులో మొదలైన ప్రమాదం వల్ల వచ్చిన పొగ, భవనం మొత్తం వ్యాపించిందని, దీని నుంచి తప్పించుకునేందుకు పై అంతస్తులో వెనుక వైపు ఉన్న గదిలోకి వెళ్లి తలుపులు వేసుకోవడం వల్ల అందులో ఉన్న వారంతా చనిపోయారని అగ్నిమాపక సిబ్బంది నిర్ధారణకు వస్తున్నారు. వారు ఈ ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే అగ్నిమాపక శాఖకు ఫోన్? చేసి ఉంటే చాలా మందిని కాపాడటానికి అవకాశం ఉండేదని దర్యాప్తు అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**అసలేం జరిగిందంటే**

గత ఆదివారం పాతబస్తీలోని ప్రహ్లాద్ మోదీకి చెందిన భవనంలో జరిగిన అగ్నిప్రమాదంలో 17 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి కారణమని అగ్నిమాపక శాఖ అధికారులు చెబుతున్నారు. కానీ విద్యుత్తు శాఖ అధికారులు మాత్రం దాన్ని కొట్టిపారేస్తున్నారు. ఈ నేపథ్యంలో వాస్తవాలను తేల్చేందుకు అగ్నిమాపక శాఖ నీలేశ్, మహిపాల్‌రెడ్డితో కూడిన ప్రత్యేక బృందంతో దర్యాప్తు చేయించింది.వారిచ్చిన నివేదిక ప్రకారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో ఓ గదిలోని షో కేసులో షార్ట్ సర్క్యూట్ కారణంగా నిప్పురవ్వలు ఎగిసిపడ్డాయని చెప్పారు. వీటితో కింది అంతస్తులోని గదిలో షోకేస్ అంటుకుంది. ఆ మంటల తీవ్రతతో అందులోని ఏసీ పేలిపోయింది. నిద్రిస్తున్న వ్యక్తులు అప్రమత్తమయ్యేలోపే మంటలు నలువైపులా అలుముకున్నాయి. ఈ క్రమంలో పై అంతస్తులో ఉన్న 17 మంది పొగ భయానికి వెనుకవైపు ఉన్న గదిలోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు.ఇద్దరు మహిళలు ఉదయం 6.13 గంటల సమయంలో మెట్ల మీదుగా రోడ్డు మీదకు వచ్చి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు సహాయక చర్యలు చేపట్టి అగ్నిమాపక శాఖకు సమాచారం ఇచ్చారు. దీంతో అగ్నిమాపక శాఖ వచ్చి వారందరినీ అక్కడి నుంచి వివిధ ఆసుపత్రులకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు స్పష్టం చేశారు. దీంతో ఈ అగ్నిప్రమాదం నగరంలో పెను సంచలనం సృష్టించింది.

**సీసీ కెమెరాల్లో దృశ్యాలు**

ప్రమాదం జరిగిన తర్వాత బయట ఉన్న మనుషులు లోపలికి వెళ్లడం, మహిళలు లోపలి నుంచి బయటకు రావడం వంటి దృష్యాలు అక్కడే ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయని అధికారులు చెబుతున్నారు. అంటే ఘటన సంభవించిన దాదాపు గంట తర్వాత గానీ అగ్నిమాపక శాఖకు సమాచారం రాలేదని పేర్కొంటున్నారు. అక్కడికి కేవలం కిలోమీటర్ల దూరంలోనే మొఘల్‌పురా అగ్నిమాపక కేంద్రం ఉంది. ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే సమాచారం ఇచ్చి ఉంటే ఇంతటి ఘోరం జరిగి ఉండేది కాదని అధికారులు అభిప్రాయపడుతున్నారు.ఇలాంటి అగ్ని ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అగ్నిమాపక శాఖ అధికారులు దృష్టి సారించారు. ప్రధానంగా తక్కువ ఎత్తు ఉన్న నివాసాల్లో తక్కువ ఖర్చుతో ప్రమాద నివారణ ఉపకరణాలు ఏర్పాటు చేసుకోవడంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని వారు భావిస్తున్నారు. ఇక నుంచైనా అగ్నిప్రమాదాలు నివారించాలని కోరుకుందాం.

# అకాల వర్షాలకు అతలాకుతలం

- పంట కొట్టుకుపోతుంటే అన్నదాత కన్నీరు



**టిమీడియా, మే 22, హైదరాబాద్ బ్యూరో-:** కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు అన్నదాతలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. కొనుగోళ్లలో జాప్యం, లారీల కొరతతో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి మొలకెత్తుతోంది. రెక్కలు ముక్కలు చేసుకొని పండించిన పంట కళ్ల ముందే కొట్టుకుపోతుంటే రైతులు కన్నీరు మున్నీరుమున్నీరవుతున్నారు. టార్పాలిన్లు సరిపడా లేక, పలు చోట్ల పరదాలు కప్పినప్పటికీ ధాన్యపు రాశుల కిందకు నీరు చేరింది. మహబూబాబాద్ జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి చెందారు. మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో ఒక్కక్కరు చనిపోయారు.

**అపారనష్టం**

రాష్ట్రవ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలు అన్నదాతను అతలాకుతలం చేశాయి. ఆరుగాలం శ్రమించిన పంట, వానకు ధాన్యం తడిసి ముద్దైంది. పలు చోట్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొట్టుకుపోయింది. వరంగల్ జిల్లా నర్సంపేటలోని వ్యవసాయ మార్కెట్ కొనుగోలు కేంద్రం చెరువును తలిపించింది. జిల్లాలోని నర్సంపేట, ఖానాపురం మండలాల్లో 20 టన్నులకు పైగా ధాన్యం తడిచింది. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని సారంగపల్లి, పొన్నారం కోనుగోలు కేంద్రాల్లో వర్షం నీటికి ధాన్యం తడిసిపోయింది.

**రాశుల చుట్టూ నీరు**

నిర్మల్ జిల్లావ్యాప్తంగా మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు కురిసిన వర్షాలకు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం, తూకం వేసి తరలించేందుకు సిద్ధంగా ఉంచిన ధాన్యం తడిసిపోయింది. సారంగాపూర్ మండలం ఆలూర్‌లో తూకం వేసి తరలించడానికి సిద్ధం చేసిన బస్తాలపై కప్పడానికి కవర్లు అందుబాటులో లేకపోవడంతో చీరలు కప్పారు. జిల్లా కుంటాల మండలంలో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ ధర్నా చేశారు. మెదక్ జిల్లాలో రామాయంపేట, కొల్చారం, పాపన్నపేట, తూప్రాన్, చేగుంట మండలాల్లో ధాన్యం రాశుల కిందకి నీరు చేరింది. మహబూబాబాద్ జిల్లా కల్వల గ్రామంలో రైతులు టార్పాలిన్లు కప్పి, ధాన్యం రాశుల చుట్టూ నీరు చేరకుండా కాలువలు తీసినప్పటికీ ఫలితం లేకపోయింది. మహబూబాబాద్ జిల్లాలో పిడుగుపాటుకు కేశబోయి చేరాలు, మైదం ప్రవీన్ అనే ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు.

**వర్షంలో తిరుగుతూ సమీక్షించిన కలెక్టర్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాళేశ్వరంలో కురిసిన భారీ వర్షానికి పుష్కర ఘాట్లు, ఆలయం వద్ద టెంట్లు, పందిర్లలో నీరు చేరి కుంగిపోయాయి. రోడ్లన్నీ బురదమయం కాగా భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్డుపై ఏర్పాటు చేసిన స్వాగత తోరణం, మంత్రి శ్రీధర్ బాబు, సీఎం రేవంత్ రెడ్డి కటౌట్లు విరిగి నేలకొరిగింది. క్షేత్రస్థాయికి వెళ్లిన కలెక్టర్ రాహుల్ శర్మ వర్షంలో తిరుగుతూ పరిస్థితిని సమీక్షించారు. భక్తులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

# ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి స్థల పరిశీలన

## టీజీఈడబ్ల్యూఐడీసీ ఏండి.గణపతి రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి





**టీ మీడియా, మే 22, వనపర్తి బ్యూరో :** 200 కోట్ల రూపాయలతో వనపర్తి నియోజకవర్గంలో నిర్మించే ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి గురువారం తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫారెస్ట్ స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ టీజీఈడబ్ల్యూఐడీసీ ఏండీ. గణపతిరెడ్డి తో కలిసి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్థల పరిశీలన చేశారు. మార్చ్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 200 కోట్ల రూపాయలతో ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని ఈ క్రమంలో సంబంధిత అధికారులతో స్థల పరిశీలన చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీర్లగుట్ట, నాగవరం శివారులోని ప్రభుత్వ స్థలాన్ని, అదేవిధంగా మెడికల్ కళాశాల పక్కనగల స్థలాన్ని వారు పరిశీలించారు. త్వరలోనే ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి టెండర్లను ప్రక్రియ చేపడతామని గణపతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్.ఈ షఫీ మియా, ఈఈ. రామచంద్ర, డీఈ.వెంకట్ రెడ్డి,డిఈఈ ప్రతాప్, ఏఈలు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ కౌన్సిలర్లు, రెవిన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్- 2 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన షెడ్యూల్ ఖరారు

**టీ మీడియా, మే 22,హైదరాబాద్:** గ్రూప్- 2 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన షెడ్యూల్?ను టీజీపీఎస్సీ ఖరారు చేసింది. ఈ నెల 29 నుంచి జూన్ 10 వరకు గ్రూప్-2 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన జరగనుందని వెల్లడించింది. నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు యూనివర్సిటీలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేపట్టనున్నట్లు పేర్కొంది. ఎంపిక అయిన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఏయే సర్టిఫికెట్లు తీసుకొని వెళ్లాలో ప్రత్యేక జాబితాను విడుదల టీజీపీఎస్సీ చేసింది.

**ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో**

ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను https://www.tgpsc.gov.inలో అందుబాటులో ఉంచినట్టు టీజీపీఎస్సీ తెలిపింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్?కు హాజరు అయ్యే అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ స్వయంగా సంతకం చేసిన (సెల్ఫ్ అటెస్టెడ్) ఫొటో కాపీలు తీసుకురావాలని తెలిపింది. హాజరు కాలేని అభ్యర్థులు, వెబ్ ఆప్షన్స్ సరిగా నమోదు చేయని వారిని అనర్హులుగా ప్రకటించి, ఖాళీలు మిగిలిన సందర్భంలో అవసరం అయితే అదనంగా ఇతర అభ్యర్థులను సర్టిఫికెట్ వెరిఫికేషన్?కు పిలుస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది.

# వక్ఫ్ కేసులో వాదనలు పూర్తి

## - ఉత్తర్వులు ఇవ్వడంపై సుప్రీం తీర్పు రిజర్వ్



**టిమీడియా, మే 22, ఢిల్లీ బ్యూరో :** వక్ఫ్ సవరణ చట్టం-2025ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడంపై తీర్పును రిజర్వ్ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం కేంద్ర తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, పిటిషనర్ల తరపున న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వి వాదనలను మూడురోజుల పాటు విన్నది. అనంతరం తీర్పును సీజేఐ జస్టిస్ గవాయ్ ధర్మాసనం రిజర్వ్ చేస్తున్నట్లు గురువారం వెల్లడించింది.అయితే వాదనల సమయంలో కేంద్రప్రభుత్వం వక్ఫ్? చట్టాన్ని గట్టిగా సమర్థించింది ఆ చట్టాన్ని నిలిపివేయలేమని కోర్టుకు తెలిపింది. వక్ఫ్ అనేది లౌకిక భావన అని, ఇస్లాంలో భాగం కాదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రంకోర్టుకు తెలిపారు. ప్రభుత్వ భూమిపై ఎవరికీ హక్కు ఉండదని అన్నారు. ప్రభుత్వానికి చెందిన ఆస్తిని వక్ఫ్‌గా ప్రకటిస్తే ప్రభుత్వం ఆ ఆస్తిని కాపాడుకోగలదని గతంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చెబుతోందని గుర్తు చేశారు.చట్టపరమైన, రాజ్యాంగ సూత్రాల నుంచి పూర్తిగా నిష్క్రమించిన చట్టంగా వక్ఫ్ చట్టాన్ని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వర్ణించారు. న్యాయరహిత ప్రక్రియ ద్వారా వక్ఫ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఒక మార్గమని అన్నారు. వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్న ఆలోచనతోనే సవరణ చట్టంలో పలు నిబంధనలను రూపొందించారని ఆరోపించారు. ప్రస్తుత దశలో మూడు కీలక అంశాలపై మధ్యంతర ఉత్తర్వులు కోరారు.

**ఆ మూడు అంశాలు ఇవే**

న్యాయస్థానాలు వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించిన వాటిని డీనోటిఫై చేసే అధికారంవక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్ మండళ్ల కూర్పుప్రభుత్వ భూమిని వక్ఫ్ ఆస్తిగా పేర్కొనడంపై తలెత్తిన వివాదంలో కలెక్టర్ విచారణ జరిపితే దానిని వక్ఫ్ ఆస్తిగా పరిగణించకపోవడంపార్లమెంటు ఉభయ సభల ఆమోదం, ఆ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సమ్మతితో వక్ఫ్ సవరణ చట్టం-2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. వక్ఫ్? బిల్లుపై లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. అనంతరం సవరణల వారీగా ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటేశారు. రాజ్యసభలో బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు.

# విద్యుత్ వాహనదారులకు ఛార్జింగ్

## దేశంలో 72,000 ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు నిర్ణయం

- రూ.2,000 కోట్లు కేటాయించిన కేంద్రం




**టిమీడియా, మే 22, ఢిల్లీ బ్యూరో :** ఎలక్ట్రిక్ వాహన వినియోగదారులు ఇక రోడ్లపై రయ్ రయ్ మంటూ దూసుకుపోవచ్చు. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 'పీఎం ఈ-డ్రైవ్' పథకం కింద దేశవ్యాప్తంగా సుమారు 72,000 పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం రూ. 2,000 కోట్లు కేటాయించింది. దీంతో ఇకపై విద్యుత్ వాహనదారులు ఛార్జింగ్ కోసం చింతించాల్సిన అవసరం లేదు.ఈ మేరకు కొత్తగా 50 జాతీయ రహదారి కారిడార్లు, మెట్రో నగరాలు, టోల్ ప్లాజాలు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, ఇంధన దుకాణాలు, రాష్ట్రంలోని హైవేలు వంటి అధిక ట్రాఫిక్ ప్రదేశాలలో ఛార్జింగ్ స్టేషన్?లను వ్యూహాత్మకంగా ఏర్పాటు చేయనున్నట్లు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.కాలుష్యాన్ని తగ్గించాలంటే ఎలక్ట్రిక్ వాహనాలు రోడ్డెక్కించాల్సిందేనంటోంది ప్రభుత్వం. విద్యుత్ వాహనాలు కొనుగోలు చేయాలంటే ముందుగా ఆలోచించేది ఛార్జింగ్ పాయింట్లు గురించే. వీలైనన్ని ఛార్జింగ్? పాయింట్లు అందుబాటులో లేకపోవడం వల్ల చాలా మంది వీటిని కొనుగోలు చేసేందుకు వెనుకంజ వేస్తున్నారు. ఈవీ వాహనాల వినియోగం పెరగాలంటే వీలైనన్ని ఛార్జింగ్ స్టేషన్?లను అందుబాటులోకి రావాలి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఇటీవల పీఎం ఇ-డ్రైవ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఎలక్ట్రికల్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు, ఈవీ ఛార్జింగ్ మౌలిక సదుపాయాల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

**ఏంటీ పీఎం ఈ-డ్రైవ్ పథకం?:**

'పీఎం ఈ-డ్రైవ్' అంటే పీఎం ఎలక్ట్రిక్ డ్రైవ్ రెవల్యూషన్ ఆన్ ఇన్నొవేటివ్ వెహికిల్ ఎన్‌హాన్స్‌మెంట్. ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగాన్ని పెంచేందుకు ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం దీని ప్రధాన లక్ష్యం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రారంభించిన ఈ పథకం పరిశుభ్రమైన రవాణా?తో పాటు? భారత్ శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. ఈ పథకం కింద %జుఎ% ఛార్జింగ్ మౌలిక సదుపాయాల అమలుకు సంబంధించి కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి కుమారస్వామి అధ్యక్షతన అంతర్-మంత్రిత్వ సమన్వయ సమావేశం జరిగింది .ఈ సందర్భంగా మాట్లాడిన కుమారస్వామి.. "సుస్థిర రవాణా నిర్వహణలో భారతదేశం? గ్లోబల్? మోడల్?గా మారే దిశగా పయనిస్తోంది. %ూవీ జు%-డ్రైవ్ పథకం అనేది మన పౌరులకు పరిశుభ్రమైన, సరసమైన, సౌకర్యవంతమైన రవాణా ఎంపికలను అందించే లక్ష్యంతో ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం. ఈ పథకం ద్వారా మేం మౌలిక సదుపాయాలను అందించడమే కాకుండా ఇంధన భద్రత, హరిత ఆర్థిక వృద్ధికి పునాది వేస్తున్నాం" అని అన్నారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం అమలులో వివిధ వాటాదారుల సమగ్ర పాత్రను కూడా కేంద్ర మంత్రి కుమారస్వామి గుర్తించారు. భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఎలక్ట్రిక్ వెహికల్ వినియోగదారుల కోసం డిజిటల్ సూపర్? యాప్?ను అభివృద్ధి చేస్తుంది. ఈ యాప్?లో రియల్?-టైమ్ స్లాట్ బుకింగ్, పేమెంట్ ఇంటిగ్రేషన్, ఛార్జర్ అవైలబిలిటీ స్టేటస్, ప్రోగ్రెస్ డాష్‌బోర్డ్?లు ఉంటాయి. ఈ సూపర్ యాప్?ను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ యాజమాన్యంలోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్నోడల్ ఏజెన్సీగా ఉంటుంది.ఈ యాప్జాతీయ విస్తరణను ట్రాక్ చేస్తుంది. ఈ పథకం 72,000 ఛార్జింగ్ స్టేషన్?ల సంస్థాపనకు మద్దతు ఇస్తుంది. ఈ ఛార్జింగ్ స్టేషన్లు హైవేల వెంట, నగరాల్లో నిర్మించనున్నారు. ఛార్జర్ ఇన్?స్టాలేషన్ కోసం ప్రతిపాదనలను రూపొందించడం, మూల్యాంకనం కోసం రాష్ట్రాలు, మంత్రిత్వ శాఖలతో సమన్వయం చేస్తుంది. ఈ మేరకు పీఎం ఈ-డ్రైవ్ పథకాన్ని సమీక్షించేందుకు జరిగిన సమావేశంలోఈ పనిని అప్పగించాలని నిర్ణయం తీసుకున్నారు.రూ. 2,000 కోట్ల ఆర్థిక వ్యయంతో దేశవ్యాప్తంగా సుమారు 72,000 పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు మద్దతు ఇవ్వడం ఈ పథకం లక్ష్యం. మెట్రో నగరాలు, టోల్ ప్లాజాలు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు వంటి అధిక ట్రాఫిక్ గమ్యస్థానాలలో 50 జాతీయ రహదారి కారిడార్లలో ఈ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు.



# అందుబాటులోకి 3 అమృత్ భారత్ స్టేషన్లు

## వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని

**టిమీడియా, మే 22, హైదరాబాద్ బ్యూరో:** అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు, అత్యాధునిక సౌకర్యాలతో రైల్వే స్టేషన్లను కేంద్ర ప్రభుత్వం 'అమృత్ భారత్ స్టేషన్ల' పేరుతో పునరాభివృద్ధి చేస్తోంది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వచ్చే 30-40 ఏళ్ల ప్రయాణికుల అవసరాలకు సరిపడేలా తీర్చిదిద్దుతోంది. రాష్ట్రంలో 40 రైల్వేస్టేషన్లలో దాదాపు రూ.2 వేల 750 కోట్లతో పునరాభివృద్ధి పనులు సాగుతున్నాయి. ఇప్పటికే పనులు పూర్తైన బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లను ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రైల్వే స్టేషన్ల ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ పాల్గొన్నారు.రాష్ట్రంలో 40 స్టేషన్లలో రూ.750 కోట్లతో : దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన రైల్వే వ్యవస్థ ఆధునికీకరణకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పెద్ద పీట వేస్తున్నారు. 11 ఏళ్లలో గణనీయమైన మార్పులు రాగా, భవిష్యత్ అవసరాలే లక్ష్యంగా అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. రైల్వేలలో జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో రైల్వేస్టేషన్ల పునరాభివృద్ధి ఒకటి. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూ.లక్ష కోట్ల అంచనా వ్యయంతో దేశవ్యాప్తంగా 1300కు పైగా రైల్వేస్టేషన్లలో పునరాభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోదీ 2023 ఆగస్టులో ప్రారంభించారు. రాబోయే 30-40 ఏళ్ల వరకు ప్రయాణికుల అవసరాలను తీర్చేలా ఆయా రైల్వేస్టేషన్లను సిద్ధం చేయనున్నారు. ఇందులో తెలంగాణలోనూ 40 రైల్వేస్టేషన్లలో దాదాపు రూ.2 వేల 750 కోట్లతో పునరాభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయి.

**మహిళా ఉద్యోగులతో రైల్వే స్టేషన్**

అత్యాధునిక సౌకర్యాలతో ఇప్పటికే తెలంగాణలో మూడు స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. ఇందులో బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లు ఉండగా, బేగంపేట రైల్వేస్టేషన్ పూర్తిగా మహిళా ఉద్యోగులతో నడవనుండటం విశేషం. పునరాభివృద్ధి పనులు జరుగుతున్న అన్ని రైల్వేస్టేషన్లలో ఆయా ప్రాంతాల్లోని సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ముఖద్వారం, స్టేషన్ ప్రధాన భవనాల నిర్మాణం సాగుతోంది. అంతేకాకుండా స్టేషన్ లోపల ప్రయాణికులకు అనువుగా ఫుట్‌పాత్‌లు, విశాలమైన ఓవర్ బ్రిడ్జిలు, లిఫ్ట్‌లు, ఎస్కలేటర్లు, వెయిటింగ్ హాల్స్, బుకింగ్ ఆఫీస్, టాయిలెట్ల నిర్మాణం, సైనేజ్ బోర్డుల ఏర్పాటు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి.రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లకు అమృత్ భారత్ రైల్వేస్టేషన్ల కింద భారీగా బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో సికింద్రాబాద్ స్టేషన్‌కు రూ.699.77 కోట్లు, కాచిగూడకు రూ.424.29 కోట్లు, లింగంపల్లి స్టేషన్‌కు రూ.310.38 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. ఆదిలాబాద్, బాసర, కాజీపేట్, జనగామ, వికారాబాద్, మహబూబాబాద్, మహబూబ్‌నగర్ సహా రాష్ట్రంలోని అనేక స్టేషన్లలో పెద్ద ఎత్తున ప్రగతి పనులు చేపడుతున్నారు



# డిగ్రీ తర్వాత ఉన్నత కోర్సులు చదవాలనుకుంటున్నారా?

**టీ మీడియా, మే 22, హైదరాబాద్:** పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తి కాగా, ప్రస్తుతం డిగ్రీ పరీక్షలు జరుగుతుండటంతో విద్యార్థులు పుస్తకాలతో పోటీ పడుతున్నారు. దీనికితోడు ఉన్నత కోర్సుల్లో చేరేందుకు ప్రవేశ పరీక్ష తేదీలను సైతం ప్రభుత్వం ఇటీవలే విడుదల చేసింది. దీంతో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించడంతో పాటు ఉన్నత కోర్సుల్లో చేరడమే లక్ష్యంగా సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాల్సి ఉంది.

**విజయానికి ఇవే మెట్లు :**

ఇంటర్, డిగ్రీ తర్వాత ఎన్నో కోర్సులున్నాయి. ఏ కోర్సుల్లో చేరాలో ముందే నిర్ణయించుకోండి.ముఖ్యమైన అంశాలు గుర్తించి, దీనికి అనుగుణంగా సమయాన్ని కేటాయించుకొని సాధన చేయాలి.ప్రవేశ పరీక్షలో అడిగే సిలబస్‌పై అవగాహన పెంచుకొని తగిన పుస్తకాలు, నోట్సు సిద్ధం చేసుకోండి.ముగ్గురు, నలుగురు కలిసి ప్రతీ అంశంపై చర్చించుకుంటూ సాధన చేస్తే మంచి ర్యాంకు కైవసం చేసుకోవచ్చు.వారం, పది రోజులకోసారి నమూనా పరీక్షలు రాస్తూ సామర్థ్యాలను అంచనా వేసుకుంటూ, ఎక్కడ తప్పులు చేస్తున్నామో తెలుసుకొని, వీటిని అధిగమిస్తూ చదవాలి.ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలి. ప్రతీ రోజు కనీసం అరగంటపాటు యోగా, ధ్యానం చేయాలి.ప్రశ్నలు బిట్ల రూపంలో ఉండటంతో ప్రతీ అంశాన్ని లైన్ టు లైన్ చదవాలి. ప్రస్తుతం ఆ కోర్సులు చదువుతున్న సీనియర్లు, అధ్యాపకుల సలహాలు తీసుకోవాలి.

**NOTIFICATION**

NAME: **TMEDIA (Digital)**
If You Have Any Queries Please Fell Free To Visit Our Office Or Call Us:
Our Details:
Chairman: **Murali krishana Sangapati**
**Address:**
Main Office: House Number 5-5 -25, Musthafa Nagar, City:Khammam, State:Telangana Pincode: 507001, Country:India
Our Contact Number: +91 8919710365, 7382990365

**We Collect News Through Our Own Contributors.We Look At The Information Collected And Publish**
**It.website:epaper.tmedia.net.in, tmedia.net.in**
**Our Timings:Mon-Fri:10:00 am - 8:00 pm**
**Sat-Sun:10:00 am - 2:00 pm**
**Email:tmediakhammam@gmail.com**